క్లుప్తంగా

మండల టాపర్‌గా శ్రీచైతన్య



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వేంపల్లె శ్రీచైతన్య విద్యార్థులు మండల టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. చెన్నకేశవ 595, ఉదయ్ తేజారెడ్డి 593, లిఖిల్ 593, మనోజ్ఞ 592, సునిత్ 590 మార్కులు సాధించారు. తమ పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

ఉషాకిరణ్ పాఠశాలలో..



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి

ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. కల్లూరు మనోజ్ఞ 588, జస్విత 585, తనుశ్రీ, భవిత 584 మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించి 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

నారాయణ ఉన్నత పాఠశాల..



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి

వేంపల్లె నారాయణ ఉన్నత పాఠశాల ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. భవ్య 592, చంద్రహాసిని 591 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. 74 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

చెప్పింది చేశాం కాబట్టే తిరిగి పోటీ చేస్తున్నాం

జమ్మలమడుగు : ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశాము కాబట్టి తిరిగి పోటీలో నిలబడేఅర్హతను సాధించామని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, పరిశీలకుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మునిరాజారెడ్డిలతో కలిసి నామినేషన్‌ను దాఖలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాము పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించామన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన నిలబడుతున్నారన్నారు.

మరింత అభివృద్ధి చేస్తా

కమలాపురం : ముచ్చటగా మూడోసారి నామినేషన్ వేశా.. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తా.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి తన సతీమణి అరుణమ్మ, కుమారుడు, సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి, కుమార్తె రమ్యతారెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డిలతో కలసి ఆర్‌ఓ కార్యాలయానికి వచ్చి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ గణేష్ కుమార్‌కు అందజేశారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దాం

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని గొందిపల్లి, రంగోరిపల్లి గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, అర్జున్, ఎంపీటీసీ బాబ్జాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, ఆర్.గంగిరెడ్డి, నాగేంద్రరెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, రాఘవరెడ్డి, ఆంజనేయరెడ్డి, గంగిరెడ్డి, పుల్లయ్య, ముసలయ్య పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలు జెండామాను వీధి, మిస్సమ్మబంగ్లా, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే క్రిస్టియన్ లైన్‌లో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, రాజశేఖర్, ఖాదర్‌బాషా, రంగనాయకులు, బాబయ్య, ఆలయ ఛైర్మన్ నాగేంద్రప్రసాద్, నూరుబాషా, కార్పొరేషన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ రసూల్ పాల్గొన్నారు.

పులివెందుల రూరల్..

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని చంద్రగిరి దళితవాడ గ్రామాల్లో మండల ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పుష్పనాథరెడ్డి, బలరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామ్‌మల్లేశ్వర్‌రెడ్డి, డిష్ వెంకటరెడ్డి, ఉమేష్ రజాక్, ఓబుల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచులు మౌనిక, గంగాధర్, ప్రసాద్, జిల్లా యూత్ కార్యదర్శి పాపా యాదవ్, మండల యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, చంద్రగిరి దళితవాడ రఫి, రామమల్లేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, హరినాథ్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచ్ శేఖర్, సుందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వీరాంజనేయరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రిషికేశవరెడ్డి, పాల్గొన్నారు.



వీఎన్‌పల్లె : ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ్ శర్మ



జమ్మలమడుగు : ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని నెరుపల్లె గ్రామం కొండప్పగారిపల్లెలో శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డిలు ప్రచారం నిర్వహించారు. అనంతరం వైఎస్ కొండారెడ్డి, సతీష్‌రెడ్డిల తనయులు వైఎస్ రాహుల్‌రెడ్డి, రోహన్‌నాగిరెడ్డిలు దళిత వాడ, నెరుసుపల్లె, అప్పిరెడ్డిగారిపల్లె, మూలపల్లెల్లో ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ శివప్రాదరెడ్డి, ఎంపీపీ మాదవీ బాలకృష్ణ, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ రామాంజులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేషారెడ్డి, నేతలు జనార్ధనరెడ్డి, వెంకటరమణ, ఈశ్వరరెడ్డి, గంగయ్య, సోమేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, ఎంకాం నారాయణరెడ్డి యోగీ శ్వరరెడ్డి, కొండారెడ్డి, జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు.



కమలాపురం : నామినేషన్‌కు ముందు దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రామాంజులురెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న ఇస్మాయిల్

లింగాలలో..

లింగాల : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెలిదండ్ల గ్రామంలో వైఎస్ అభిషేక్ రెడ్డి, వైఎస్ అభినయ్‌రెడ్డిలు ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ రమాదేవి, సర్పంచు సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, విశ్వరూపజనార్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని మిట్టపల్లి, కత్తలూరు, తాటిమాకులపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు రవికుమార్‌రెడ్డి, యువరాజ్‌రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డిలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పాలన అందించారన్నారు. జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైఎస్సార్‌సీపీ యువనేత తుషార్ నాగిరెడ్డి, ఎంపీటీసీ కళ్యాణి, సర్పంచ్ పావని, నాయకులు ఆర్‌ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బయపురెడ్డి, శేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, చిన్నారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఉత్తయ్య, విశ్వనాథ్, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని గంగాదేవిపల్లెలో మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ శివశంకర్‌రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. గంగాదేవిపల్లి వైఎస్సార్ సీపీ నాయకులు రామమునిరెడ్డి, సీతారాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గంగాధర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గంగిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు, శశికాంత్‌రెడ్డి తాలూకా కార్యదర్శి దశరథ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి, బ్రహ్మంరెడ్డి, గౌతమ్‌రెడ్డి, మధురెడ్డి, లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : నగర పంచాయతీ అప్పాయపల్లెలోని 6, 7, 8, 9, 10 వార్డుల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, సుగంధి, నాగేశ్వర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌మోహన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధినేత సాయినాథ్ శర్మలు ఓటర్లను కోరారు. ఉరుటూరు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి రామాంజనమ్మ, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, వైస్ ప్రసిడెంట్ చంద్రఓబుల్ రెడ్డి, స్థానిక నాయకులు గంగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సురేష్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఉత్తమారెడ్డి, మురలీధర్‌రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా సంక్షేమాన్ని చూసి ఓటేయాలని సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. మండలంలోని రోడ్డు కృష్ణాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పి.రవీంద్రనాథ్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కోకన్వీనర్ కళా యాదవ్, మాజీ కన్వీనర్ గుత్తి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వేముల : గొందిపల్లిలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి సాంబశివారెడ్డి



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక మైనార్టీ కాలనీలో వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కువైట్ వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ షా హుస్సేన్, ఫారుక్, నయీమ్, ఆరీఫ్, అన్వర్‌బాషా, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, ఫషీర్ ,అబ్దుల్‌రబ్, వారిష, హస్రత్, వైఎస్సార్‌సీపీ పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని కన్నెలూరు 10వ వార్డులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, వైస్ ఛైర్మన్ సింగరయ్య, డాక్టర్ ఆగస్టీన్ రాజు, కోఆప్షన్ సభ్యుడు లక్షుమయ్య, వేణు, మార్బల్ శ్రీను పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని 15, 16 వార్డులలో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వంహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ రాజవర్ధన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని నల్లబల్లె గ్రామంలో మున్సిపల్ ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, ఎంపీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. పార్టీ నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, చలమారెడ్డి, మహేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, రఘునాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామారెడ్డి, రామచంద్రారెడ్డి, బాబు, కిరణ్, మోహన్, మదన్‌మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణ, విల్సన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



సింహాద్రిపురం : ఎన్నికల ప్రచారంలో గండ్లూరి వీరశివారెడ్డి, తదితరులు



చక్రాయపేట : కొండప్పగారిపల్లెలో ప్రచారం చేస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, వైఎస్ కొండారెడ్డి



లింగాలలో మహిళను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



లింగాలలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభినయ్‌రెడ్డి



చంద్రగిరి దళితవాడలో ప్రచారం నిర్వహిస్తున్న మండల ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి



తొండూరు : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ మధురెడ్డి



కమలాపురం : డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్ రెడ్డిలను సన్మానిస్తున్న మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి



ఎర్రగుంట్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి



ముద్దనూరు : నల్లబల్లెలో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి



వేంపల్లెలో ఓటర్లను అభ్యర్థిస్తున్న రవికుమార్‌రెడ్డి, యువరాజ్‌రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డిలు

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామిరెడ్డి తిరుమల్‌రెడ్డి, గుమ్మిరెడ్డి భాస్కర్ రెడ్డి, వినోద్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి వీరితో పాటు మరో 35 కుటుంబాలు వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు సాయినాథ్ శర్మ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మండలంలోని మోట్నూతలపల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గంగన్న వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, రమణయ్య, లక్ష్మీనారాయణలతో పాటు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేశారు. సతీష్‌కుమార్‌రెడ్డి వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, అర్జున్, భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వర్‌రెడ్డి, పాపా యాదవ్, వేణుయాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల : పట్టణంలోని మారుతిహాల్ రోడ్డు 21వ వార్డులోని తెలుగుదేశం పార్టీకి అత్యంత సన్నిహితంగా ఉన్న 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కోడిరమణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీకి చెందిన పెనుగొండ తరుణ్ చిన్న, అరుణ్‌కుమార్, వీరాంజి, రేవంత్‌రెడ్డి, మదన్, సుభాష్, నవీన్, మహేంద్ర, చంద్ర, మనోహర్, వినయ్, మని, గురుప్రసాద్, గుర్రప్ప, సంజయ్, సన్ని, మహిధర్, అబ్దుల్‌కు చెందిన 30 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డిలు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వైసీపీలోకి చేరిన పెనుగొండ తరుణ్, తదితరులు మాట్లాడుతూ పులివెందుల ప్రజలకే కాక రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సేవలు చూసి తాము పార్టీలో చేరడం జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్ హఫీజ్, సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ రసూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబకపల్లె నారాయణ స్వామి, వాసు, చంద్రమౌళి, కిషోర్ పాల్గొన్నారు.

వేముల: స్థానిక టీడీపీకి చెందిన పది కుటుంబాలు సోమవారం వైఎస్ఆర్‌సీపీలో చేరారు. మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటభయపరెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగా రెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరకశివకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నబిరసూల్‌తో పాటు మరో 10 కుటుంబాల వారికి ఈసీ దినేష్‌రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, రామసుబ్బారెడ్డి, గంగులయ్య పాల్గొన్నారు

తొండూరు : మండలంలోని అగడూరు పంచాయతీ పరిధిలోని గంగాదేవిపల్లెలో 40 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు గుజ్జల రామకృష్ణ, గోపాల్, ప్రవీణ్, సుదర్శన్, కుల్లాయప్ప, రామచంద్రుడు, గంగరాజు, మధు, భాస్కర్, రమణ, పెద్దగంగన్న, శ్రీధర్, రాజా, హరినాథ్, శివకుమార్, కిశోర్, చంటి, గంగరాజు, రామచంద్ర, గోపాల్, గోవర్ధన్‌లతో పాటు మరికొంత మంది పార్టీలో చేరారు.

చక్రాయపేట : మండలంలోని సురభి గ్రామం గాజులపేటలో టీడీపీకి చెందిన పలువురు సోమవారం వైఎస్ఆర్‌సీపీలో చేరారు. వీరికి మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



వీఎన్‌పల్లె : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ్ శర్మ



మోట్నూతలపల్లెలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి



పులివెందులలో పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డిలు



వేములలో టీడీపీకి చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈసీ దినేష్ రెడ్డి, సాంబశివారెడ్డి



తొండూరులో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ మధురెడ్డి



చక్రాయపేట : పార్టీలో చేరిన వారితో వైఎస్ కొండారెడ్డి

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ



డి.జస్వంత్ 585



డి.అంజలి 583



మొహమ్మద్ అబ్బాస్ 581

చక్రాయపేట : సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. మండలంలోని సురభి గ్రామం నాగలగుట్టపల్లె జడ్పీ హైస్కూల్ పది ఫలితాల్లో పులివెందుల నియోజకవర్గ స్థాయిలోనే టాపర్‌గా నిలిచింది. మొదటి మూడు ర్యాంకులు ఈపాఠశాలకే దక్కాయి. వివరాల్లోకి వెళితే నాగలగుట్టపల్లె జడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లీషు మీడియంలో చదువుతున్న డి.జస్వంత్ 585, డి.అంజలి 583, మహమ్మద్ అబ్బాస్ 581 మార్కులు సాధించారు. పది ఫలితాల్లో నాగలగుట్టపల్లె 97శాతం, మహదేవపల్లె 98 శాతం, చక్రాయపేట, చిలేకాంపల్లె, గండిగురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు 100 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

పెండ్లిమర్రి మండలంలో..



చంద్రకళ 573



శివలహరి 572



ఐశ్వర్య 566

పెండ్లిమర్రి : మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 470 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు పాసై 97.87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. గంగనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఎం.చంద్రకళ 573 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచింది. రెండవ స్థానంలో ఇసుకపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని శివలహరి 572 మార్కులతో మూడవ స్థానం, జీసీపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఐశ్వర్య 566 మార్కులు సాధించారన్నారు.

పెద్దముడియం మండలంలో..

పెద్దముడియం : మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 82.82 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో తెలిపారు. 163 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 135 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పెద్దపసుపుల జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎం.ఎల్. స్రవంతి 576 మార్కులతో మొదటి స్థానంలో, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కస్తూర్బాకు చెందిన ఎం.ఉదయశ్రీ 572, బి.అక్షయ 569 మార్కులు సాధించారు. కస్తూర్బా పాఠశాలలో 36 మందికి 33, పెద్దపసుపుల జెడ్పీ హైస్కూల్‌లో 30 మందికి 27, ఎస్.కొట్టాలపల్లెలో 23 మందికి 22, గుండ్లకుంటలో 20 మందికి 14 మంది, భీమగుండంలో 8 మందికి 8 మంది, జంగాలపల్లెలో 24 మందికి 21 మంది, పెద్దముడియంలో 22 మందికి 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



ఎల్.ఎల్.స్రవంతి 576

సింహాద్రిపురం మండలలో..

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కేజీబీవీ విద్యార్థిని రోష్మిక 583 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. సింహాద్రిపురం, హిమకుంట్ల, గురిజాల గ్రామాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు 581 మార్కులు రాగా, సింహాద్రిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని హనీఫా 577 మార్కులు సాధించి మూడవస్థానంలో నిలిచారు.

లింగాల మండలంలో..



హాసినీ ప్రియ 580



ముస్కిన 575

లింగాల : డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన హాసిని ప్రియ 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. పార్నపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ఆర్ ముస్కిన 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. పార్నపల్లె, బోనాల, వెలిదండ్ల గురుకుల పాఠశాలల్లో 100 శాతం, మిగిలిన పాఠశాలల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ నారాయణరెడ్డి తెలిపారు.

చెన్నూరు మండలంలో..

చెన్నూరు : స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తస్లీమా భాను 566, కొండపేట హైస్కూల్‌లో ప్రత్యూష 554 మార్కులు సాధించారు. రామనపల్లి హైస్కూల్‌లో శివమనోజ్ఞ 549 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా 341 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా 298 మంది ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ పద్మనాభం తెలిపారు.

మైలవరం మండలంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని బి.అచ్యుత 576, వెంకటనవ్యదుర్గ 576 మార్కులు సాధించారు. ఏపీ రెస్డియల్ మైలవరంకు చెందిన జి.ఆశలత 573, టీ.జాహ్నవి 572 మార్కులు సాధించారు. మండలంలో పదవతరగతి పరీక్షలు మొత్తం 509 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 368 మంది ఉతీర్ణత కాగా 141 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు తెలిపారు.



రూనీస్రలక్ష్మి 595



రిహానసుల్తాన 592

పులివెందుల టౌన్ : మండలంలోని నల్లపురెడ్డిపల్లె జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో నవనీత్ కుమార్‌రెడ్డి 583 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 98.7శాతం ఉత్తీర్ణత సాధించగా గీతాంజలి 567మార్కులు, సమీర 566, మాధురి 562మార్కులు సాధించారు. స్వామి వివేకానంద పాఠశాలలో రూనీస్రలక్ష్మి 595 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారు. జాషువా 594, గంగాబాలాజీరెడ్డి, అర్చనలు 593, మహాలక్ష్మి 591, నిషిత 590 మార్కులు సాధించారు. నలంద పాఠశాలలో తేజ్‌దీప్ రెడ్డి 593, డి.రాణి 590 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ సోమేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటస్వామిరెడ్డిలు అభినందించారు. భాష్యం పాఠశాలలో రిహాన సుల్తాన 592 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. భాష్యం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు.